ABN ఆంధ్రజ్యోతి

# ఇన్ఫోసిస్‌కు 143 మంది లెండి విద్యార్థినుల ఎంపిక



ఇన్ఫోసిస్‌కు ఎంపికైన లెండి కళాశాల విద్యార్థులు

డెంకాడ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ఉత్తరకోస్తాంధ్ర ప్రాంతంలో విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఇన్ఫోసిస్ నియామక డ్రైవ్‌లో లెండి కళాశాలకు చెందిన 143 మంది ఎంపికయ్యారని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు మంగళవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సంస్థతో కలిసి ఈ డ్రైవ్‌ను అక్టోబరు 16 నుంచి 18 వరకు లెండి కళాశాలలో నిర్వహించారు. ఈ ఎంపికలకు మొత్తం 3,576మంది హాజరుకాగా1084 మంది ఇంటర్వ్యూలకు అర్హత సాధించగా, చివరకు 143 మంది విద్యార్థులు ఇన్ఫోసిస్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినులకు రూ.3.6 లక్షల వార్షికవేతనంతో ఉద్యోగావకాశాలు సాధించారని హరిబాబు తెలిపారు. రాష్ట్రస్థాయి అవకాశాన్ని అందించడంలో ఏపీఐటీఏ డైరెక్టర్ ఎం.సత్యరత్నం కీలకపాత్ర పోషించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వీవీ రామారెడ్డి, డీన్(ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్) జి.ప్రకాష్‌బాబు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ టీమ్, విభాగాధిపతులు అభినందించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రామారెడ్డి మాట్లాడుతూ నిరంతర శిక్షణ, మాక్ ఇంటర్వ్యూలు, కమ్యూనికేషన్ నైపుణ్యాభివృద్ధి వంటి కార్యక్రమాల వల్ల లెండి విద్యార్థుల విజయం సాధించారని పేర్కొన్నారు.

05/11/2025 | Vizianagaram | Page : 7
Source : https://epaper.andhrajyothy.com

ఆంధ్రప్రభ

# ఇన్ఫోసిస్‌కు 143 మంది లెండి విద్యార్థినులు ఎంపిక



డెంకాడ ,నవంబర్4(ఆంధ్రప్రభ): ఉత్తర కోస్తాంధ్ర ప్రాంతంలోని విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఇన్ఫోసిస్ నియామక డ్రైవ్‌లో లెండి కళాశాలకు చెందిన 143 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ (ఏపీఐటీఏ) ఆధ్వర్యంలో, ఇన్ఫోసిస్ సంస్థతో కలిసి ఈ డ్రైవ్‌ను అక్టోబర్ 16 నుంచి 18, 2025 వరకు లెండి ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించారు. మొత్తం 3,576 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 1,084 మంది ఇంటర్వ్యూకు అర్హత సాధించారు. చివరికి 724 మంది విద్యార్థులు ఇన్ఫోసిస్‌లో ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు రూ. 3.6 లక్షల వార్షిక వేతనం (ఎల్‌పిఏ)తో ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ రాష్ట్రస్థాయి అవకాశాన్ని అందించడంలో ఏపీఐటీఏ డైరెక్టర్ ఎం. సత్యరత్నం. కీలకపాత్ర పోషించారు. డ్రైవ్ పర్యవేక్షణను ఉత్తర ఆంధ్ర ఏపీఐటీఏ డిడిఎమ్‌లు శ్రీధర్, శ్రీనివాసరావు , శ్రీ వర్మ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ మెగా ఈవెంట్‌లో విశేషంగా రాణించిన విద్యార్థినులను తమ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.వి. రామారెడ్డి , డీన్ (ట్రైనింగ్అండ్ ప్లేస్‌మెంట్) జి. ప్రకాశ్ బాబు , ట్రైనింగ్ అండ్‌ప్లేస్‌మెంట్ టీమ్, విభాగాధిపతులు (హెచ్వోడీస్) ను అభినందించారు. విద్యార్థుల కృషి, సమర్పణ, నిబద్ధతను ప్రశంసిస్తూ, ఈ అవకాశాన్ని కల్పించిన ఇన్ఫోసిస్ ఏపీఐటీఏ సంస్థలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా. వి.వి. రామారెడ్డి మాట్లాడుతూ, లెండి విద్యార్థుల విజయం అనేది నిరంతర శిక్షణ, మాక్ ఇంటర్వ్యూలు, కమ్యూనికేషన్ నైపుణ్యాభివృద్ధి వంటి కార్యక్రమాల ఫలితమని పేర్కొన్నారు.

ఆయన విద్యార్థుల విజయంపై హర్షాన్ని వ్యక్తం చేస్తూ, ఇలాంటి అవకాశాలను భవిష్యత్తులో కూడా మరింత విస్తరించేందుకు ఏపీ ఐ టి ఏ ఇన్ఫోసిస్ సంస్థలతో భాగస్వామ్యం కొనసాగుతుందని తెలిపారు.

05/11/2025 | Vijayanagaram | Page : 8
Source : https://epaper.prabhanews.com

ఈనాడు
epaper.eenadu.net

# కొలువు కళ.. అమ్మాయిలు భళా



ఎంపికైన విద్యార్థినులతో కళాశాల వర్గాలు

డెంకాడ, న్యూస్‌టుడే: డెంకాడ మండలం లెండి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 143 మంది విద్యార్థినులు ఇన్ఫోసిస్ కంపెనీలో కొలువులకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ వి.వి. రామారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ(ఏపీఐటీఏ) ఇన్ఫోసిస్ సంస్థతో కలిసి లెండి కళాశాలలో గత నెల ప్రాంగణ ఎంపికలు నిర్వహించిందన్నారు. మొత్తం 724 మంది ఉద్యోగాలకు ఎంపిక కాగా అందులో 143 మంది తమ కళాశాలకు చెందిన విద్యార్థినులు ఉన్నారన్నారు.

Date : 05/11/2025 EditionName : ANDHRA PRADESH( VIZIANAGARAM ) PageNo : 04

విశాలాంధ్ర

# ఇన్ఫోసిస్‌కు 143 మంది లెండి విద్యార్థినులు ఎంపిక




విశాలాంధ్ర - డెంకాడ : ఉత్తర కోస్తాంధ్ర ప్రాంతంలోని విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ఇన్ఫోసిస్ నియామక డ్రైవ్‌లో లెండి కళాశాలకు చెందిన 143 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో, ఇన్ఫోసిస్ సంస్థతో కలిసి ఈ డ్రైవ్‌ను అక్టోబర్ 16 నుంచి 18, 2025 వరకు లెండి ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించారు. మొత్తం 3,576 మంది విద్యార్థులు పాల్గొనగా, వారిలో 1,084 మంది ఇంటర్వ్యూకు అర్హత సాధించారు మరియు చివరికి 724 మంది విద్యార్థులు ఇన్ఫోసిస్‌లో ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు రూ. 3.6 లక్షల వార్షిక వేతనం (ఎల్ పి ఏ) తో ఉద్యోగ అవకాశాలు లభించాయి. ఈ రాష్ట్ర స్థాయి అవకాశాన్ని అందించడంలో డైరెక్టర్ ఎం. సత్యరత్నం కీలకపాత్ర పోషించారు. డ్రైవ్ పర్యవేక్షణను ఉత్తర ఆంధ్ర డిడిఎమ్‌లు శ్రీధర్, శ్రీనివాసరావు మరియు వర్మ సమర్థవంతంగా నిర్వహించారు. ఈ మెగా ఈవెంట్‌లో విశేషంగా రాణించిన విద్యార్థినులను తమ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.వి. రామారెడ్డి గారు, డీన్ (ట్రైనింగ్ ప్లేస్‌మెంట్) శ్రీ జి. ప్రకాశ్ బాబు ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ టీమ్, మరియు విభాగాధిపతులు అభినందించారు. విద్యార్థుల కృషి, సమర్పణ, మరియు నిబద్ధతను ప్రశంసిస్తూ, ఈ అవకాశాన్ని కల్పించిన ఇన్ఫోసిస్ మరియు సంస్థలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డా. వి.వి. రామారెడ్డి మాట్లాడుతూ, లెండి విద్యార్థుల విజయం అనేది నిరంతర శిక్షణ, మాక్ ఇంటర్వ్యూలు, కమ్యూనికేషన్ నైపుణ్యాభివృద్ధి వంటి కార్యక్రమాల ఫలితమని పేర్కొన్నారు. ఆయన విద్యార్థుల విజయంపై హర్షాన్ని వ్యక్తం చేస్తూ, ఇలాంటి అవకాశాలను భవిష్యత్తులో కూడా మరింత విస్తరించేందుకు మరియు ఇన్ఫోసిస్ సంస్థలతో భాగస్వామ్యం కొనసాగుతుందని తెలిపారు.

Date: 05/11/2025, Edition: 100(Vizianagaram), Page: 3
Source : https://epaper.visalaandhra.com/